ధాన్యం కొనుగోళ్లకు సన్నాహాలేవీ?

- జోరుగా సాగుతున్న వరికోతలు
- ఐకేపీ, పీఏసీఎస్ కేంద్రాలకు ధాన్యం రాక
- రైతులకు తప్పని ఎదురుచూపులు



రామన్నపేటలో వరికోస్తున్న యంత్రం



వెల్లంకి కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం

రామన్నపేట : మండలవ్యాప్తంగా వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. మండలంలో 29,102 ఎకరాలలో వరిని సాగు చేశారు. కాగా 15రోజుల కిందే వరి కోతలు మొదలయ్యాయి. అయితే, ఇప్పటి వరకు ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు కాలేదు. దీంతో కొనుగోలు కేంద్రాలు ఎప్పుడు ప్రారంభిస్తారోనని రైతులు ఎదురుచూస్తున్నారు. వాతావరణం మేఘావృతం అవుతుండడంతో వర్షం పడి వడ్లు తడుస్తాయోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. విధిలేని పరిస్థితుల్లో కొందరు రైతులు ప్రైవేట్ వ్యాపారులకు ధాన్యం అమ్ముతున్నారు. వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని పలువురు రైతులు కోరుతున్నారు.

ప్రారంభంకాని కొనుగోలు కేంద్రాలు..

మండలవ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలు ఎక్కడా తెరుచుకోలేదు. ప్రతి ఏడాది సింగిల్‌విండో, ఐకేపీ, ఎఫ్‌పీఓల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేసేవారు. సింగిల్‌విండో ఆధ్వర్యంలో 17 గ్రామాల్లో, ఐకేపీ ఆధ్వర్యంలో నాలుగు, ఎఫ్‌పీఓ వారు మూడు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేవారు. కానీ ఈ సీజన్ కొనుగోళ్లకు సంబంధించిన సన్నాహాలు ఇప్పటివరకు ప్రారంభించలేదు. మిల్లులను కేటాయించలేదు. కాంటాలను, గోనెసంచులను సప్లై చేయలేదు. ఇప్పటికే ఒక్కోకేంద్రం వద్ద 30 నుంచి 40మంది రైతులు తమ ధాన్యం పోసి కాంటాల కోసం ఎదురు చూస్తున్నారు.

గణనీయంగా పెరిగిన వరిసాగు

మండలవ్యాప్తంగా 13068 మంది రైతులు యాసంగి సీజన్‌లో 29,102 ఎకరాలలో వరిని సాగు చేశారు. తుర్కపల్లిలో 398 ఎకరాలు, బాచుప్పలలో 800, కక్కిరేణిలో 2095, కుంకుడుపాములలో 545, మునిపంపులలో 1557, పల్లివాడలో 1084, సూరారంలో 274, ఎన్నారంలో 1894, దుబ్బాకలో 1909, ఇస్కిళ్లలో 1634, జనంపల్లిలో 998, రామన్నపేటలో 1838, ఉత్తటూరులో1018, లక్ష్మాపురంలో 1144, నీర్నెములలో 1171, నిధానపల్లిలో 906, శోభనాద్రిపురంలో1053, తుమ్మలగూడెంలో 2069, బోగారంలో 1062, సిరిపురంలో 1921, వెల్లంకిలో 9731 ఎకరాల చొప్పున వరిని సాగు చేసిన అధికారులు చెబుతున్నారు.

కొనుగోళ్లను ప్రారంభించాలి



మూడు ఎకరాలలో వరిని సాగు చేశాం. నాలుగు రోజుల క్రితం వరి కోసి ధాన్యాన్ని ఐకేపీ సెంటర్‌లో పోసి ఆరబెడుతున్నాం. ముఫ్పై సీరియల్ వచ్చింది. ఆలస్యం చేయకుండా ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించి ఇబ్బంది కలుగకుండా చూడాలి.

– వరికుప్పల వెంకటేశం, రైతు, వెల్లంకి

అనుమతులు రాగానే కొనుగోళ్లను ప్రారంభిస్తాం



గతంలో మాదిరిగానే యాసంగి సీజన్‌కు సంబంధించిన ధాన్యం కొనుగోలు చేయడానికి పీఏసీఎస్ ఆధ్వర్యంలో పదిహేడు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. అవసరమైన ప్రణాళికను సిద్ధం చేశాం. ఉన్నతాధికారుల నుంచి అనుమతులు వచ్చిన వెంటనే కొనుగోళ్లను ప్రారంభిస్తాం. రైతులకు ఇబ్బంది కలుగకుండా తగు ఏర్పాట్లు చేస్తున్నాం.

– జంగారెడ్డి, సీఈఓ పీఏసీఎస్, రామన్నపేట

ప్రతీ పల్లె అభివృద్ధే లక్ష్యం

- నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



సీసీరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట: నకిరేకల్ నియోజకవర్గంలోని ప్రతీ పల్లెను అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని శోభనాద్రిపురం గ్రామంలో రూ.20లక్షల ఎస్‌డీఎఫ్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణానికి ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలోని పలు కాలనీల్లో పర్యటించి ప్రజా సమస్యలను, ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఎల్లమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించారు. పాత గ్రామపంచాయతీ భవనాన్ని పరిశీలించి గ్రంథాలయంగా తీర్చిదిద్దడానికి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గడిచిన నాలుగేళ్లలో సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డిల సహకారంతో నకిరేకల్ నియోజవర్గంలోని ప్రతీ గ్రామంలో కోటి రూపాయలతో అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. మండలంలో కమ్యూనిటీహాళ్లు, సీసీ రోడ్ల నిర్మాణానికి ఎస్‌డీఎఫ్ నుంచి రూ 4.40కోట్లు మంజూరైనట్లు పేర్కొన్నారు. మరో రూ.50లక్షల అంచనాతో ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. అనంతరం స్థానిక బీఆర్‌ఎస్ కార్యకర్తలతో ప్రత్యేకంగా సమావేశమై పార్టీని మరింత బలోపేతం చేయడానికి పలు సూచనలు చేశారు. అనారోగ్యంతో బాధపడుతూ విశ్రాంతి తీసుకుంటున్న లక్ష్మాపురం బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు నీల లింగయ్యను పరామర్శించారు. ఆయన వెంట ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం, జెడ్పీటీసీ పున్న లక్ష్మీజగన్మోహన్, పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, సర్పంచులు గుత్తా నర్సింహారెడ్డి, ముత్యాల సుజాత, ఎంపీటీసీ వేమవరపు సుధీర్ బాబు, ఉప సర్పంచ్ ముక్కాముల నరేందర్, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోచబోయిన మల్లేశం, మండల నాయకుడు బొక్క మాధవరెడ్డి, మాజీ సర్పంచులు బత్తుల శంకరయ్య, బొడిగె చంద్రకళశ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షుడు గంగుల రాఘవరెడ్డి, పి. వీరస్వామి కార్యదర్శి నర్సింహ, శ్రీలత, కంచి శోభ, జ్యోతి, శ్రీహరి, సత్తయ్య, శంకరయ్య, నర్సింహ పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి

తుర్కపల్లి: బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు పడాల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండలంలోని మాధాపూర్‌లో నిర్వహించిన పార్టీ బూత్‌సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కేంద్ర పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. సమావేశంలో బూత్ అధ్యక్షుడు సిద్దేంకి మురళి, మండల అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ, సర్పంచ్ యాట పోషమణిపెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

కొనసాగుతున్న దీక్ష

ఆలేరురూరల్ : రైల్వే అండర్‌పాస్ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ రైల్వే గేలు వద్ద చేపట్టిన నిరసన దీక్ష ఆదివారం కొనసాగింది. ఈ సందర్భంగా రైల్వే అండర్‌పాస్ సాధన కమిటీ కో ఆర్డినేటర్ బందెల సుభాష్ మాట్లాడుతూ రైల్వేట్రాక్‌కు ఇరువైపులా అప్రోచ్ రోడ్డు పనులు నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బడుగు జహంగీర్, చిరిగె శ్రీనివాస్, కటకం రాజు, క్లెం రాజు, శ్రీనివాస్, తోట మల్లయ్య, సిద్దులు, ఆంజనేయులు, నర్సింహరెడ్డి, పత్తి రాములు, అయిలి సందీప్, మురళి, వెంకటేష్ పాల్గొన్నారు.

పౌల్ట్రీ రైతులను ఆదుకోవాలి



కోళ్ల ఫారమ్‌ను పరిశీలిస్తున్న నాయకులు

ఆత్మకూరు(ఎం): గాలి వాన బీభత్సానికి నష్టపోయిన పౌల్ట్రీ ఫారం రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా కోరారు. ఆదివారం ఆత్మకూరు మండలంలోని పారుపల్లిలో ఇటీవల గాలివాన బీభత్సానికి కూలిపోయిన కోళ్ల ఫారం షెడ్‌లను పరిశీలించి, రైతులతో మాట్లాడారు. పౌల్ట్రీ ఫారానికి రూ. 20లక్షల ఆర్థికసాయం అందజేయాలన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి కందడి అనంతరెడ్డి, తండ శ్రీశైలం, ముద్దసాని సిద్దులు, కట్టెకోల హన్మంతు గౌడ్, నరసయ్య, శ్రీను పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక



నూతన కార్యవర్గ సభ్యులు

భువనగిరి : మండలంలోని వడపర్తి గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల కోర్ కమిటీ ఆధ్వర్యంలో గ్రామశాఖ నూతన కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా జిన్నా సత్తయ్య, ఉపాధ్యక్షుడిగా ఉద్దేమారి రవి, ప్రధాన కార్యదర్శిగా సంజీవ, కార్యదర్శిగా జూపల్లి శేఖర్, కోశాధికారిగా బోబ్బిలి జగత్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కోర్ కమిటీ సభ్యులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, వెంకటేశం, జంగయ్య, శంకర్‌బాబు, పాశం శివానంద్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం సంక్షేమ కమిటీ..

ఆత్మకూరు(ఎం): మండలం రాఘవాపురంలో ముస్లిం సంక్షేమ కమిటీని ఆదివారం ఎన్నుకున్నా రు. గౌరవ అధ్యక్షుడిగా ఎండీ గాలిబ్, అధ్యక్షుడిగా ఎండీ జాఫర్, ఉపాధ్యక్షులుగా జాకీర్, సలీం, ప్రధాన కార్యదర్శిగా ఎండీ నయీం, కోశాధికారిగా షబ్బీర్, ఇంతియాజ్ సలహాదారులుగా అబ్దుల్‌కరీమ్, అహ్మద్‌పాషా ఎన్నికయ్యారు.

మాధవరెడ్డికి సన్మానం

చౌటుప్పల్ : బీఆర్‌ఎస్ కార్మిక విభాగం జిల్లా నూతన అధ్యక్షుడిగా నియమితులైన మండల పరిధిలోని ఎస్.లింగోటం గ్రామానికి చెందిన ఢిల్లీ మాధవరెడ్డిని ఆదివారం గ్రామ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో లగ్గోని శ్రీనివాస్, బాతరాజు నర్సింహ, యాదయ్య, బాతరాజు శ్రావణ్, భిక్షమయ్య, శ్రీను, యాదయ్య, లింగస్వామి, కుమార్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

మోత్కూరు : వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని మోత్కూరు ఎస్‌ఐ ఏమిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం మోత్కూరు పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో వాహనాల తనిఖీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియమ నిబంధనలు పాటించని వాహనదారులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలి

సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలని మోత్కూరు ఎస్‌ఐ ఏమిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో బలగం సినిమా ప్రదర్శించే ముందు ఆయన మాట్లాడారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులను తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైండోవర్ చేయడం జరుగుతుందని అన్నారు. నేర పూరిత చరిత్ర కలిగిన వారిపై రౌడీ షీటర్ ఓపెన్ చేస్తామన్నారు.

రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో 'ఇఫ్తార్'

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని కాశవారిగూడెం మసీదులో ఆదివారం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ గుర్రం లక్ష్మీనర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బి.వెంకటయ్య, కౌన్సిలర్లు పురుగుల వెంకన్న, కళ్యాణ్‌చక్రవర్తి, రెడ్‌క్రాస్ జిల్లా డైరెక్టర్లు పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఇఫ్తార్‌లో పాల్గొన్న ముస్లింలు, నాయకులు

నిరుద్యోగులను మోసం చేస్తున్న కేసీఆర్



ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న వైఎస్సార్ తెలంగాణ పార్టీ నాయకులు

భువనగిరి: రాష్ట్రంలో నిరుద్యోగులను సీఎం కేసీఆర్ మోసం చేస్తున్నాడని వైఎస్సార్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అతహార్ అన్నారు. నిరుద్యోగుల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా ఆదివారం పట్టణంలోని బాబు జగ్జీవన్‌రామ్ చౌరస్తా వద్ద ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్లపై ఎన్నో ఆశలు పెట్టుకున్న నిరుద్యోగులు టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీతో నిరాశకు గురయ్యారని అన్నారు. పేపర్ లీకేజీ వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 1.91 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగులను ఆదుకోవాలన్నారు. నిరుద్యోగ భృతి ఇస్తామని ఎన్నికల ముందు సీఎం కేసీఆర్ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు న్యాయం చేయాలని లేని పక్షంలో వైఎస్సార్ టీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు షకీల్, సాయినివాస్, ఆమేర్, రాకేష్, లక్ష్మణ్, నర్సింహ, శ్రావణ్, నవీన్, లతీఫ్, సేహల్, రేవంత్ పాల్గొన్నారు.

పేద ప్రజలకు సేవలందించడమే ధ్యేయం



మంచినీటి క్యాన్లను పంపిణీ చేస్తున్న బీర్ల అయిలయ్య

తుర్కపల్లి: పేద ప్రజలకు సేవలందించడమే లక్ష్యమని బీర్ల ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు. ఆదివారం మండలంలోని మల్కాపూర్, ముల్కలపల్లి, వెంకటాపూర్ గ్రామాల్లోని ప్రజలకు మంచి నీటి క్యాన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీర్ల ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గంలో బోర్లు వేయించి, వాటర్ ఫిల్టర్లను ఏర్పాటు చేశామని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సేవలందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శంకర్‌నాయక్, చాడ భాస్కర్‌రెడ్డి, రఘు, వెంకటేశం, రావుల శ్రీనివాస్, బాలుయాదవ్, క్రిష్ణ, గోనే ప్రకాశ్, క్రిష్ణ, ప్రభాకర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నర్రా రాఘవరెడ్డి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి



నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

రామన్నపేట : నర్రా రాఘవరెడ్డి జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జెల్లెల పెంటయ్య, మండల ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం రాఘవరెడ్డి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ఆయన చేసిన పోరాటాలు చిరస్మరణీయం అన్నారు. కార్యక్రమంలో వైస్ఎంపీపీ నాగటి ఉపేందర్, బోయిని ఆనంద్, నరేందర్,కందుల హన్మంత్, బోయిన విజయభాస్కర్, వేముల సైదులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

భువనగిరి : మండలంలోని నందనం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో 1989–90 విద్యా సంవత్సరానికి చెందిన 7వ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఒకరినొకరు తమ యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గోర్ల రాములు, నాగేల్లి సత్యనారాయణ, వైకుంఠం, రాజు, కమాలకర్‌రెడ్డి, శ్రీనివాస్, బాల నర్సింహ, గణేష్, రమేష్, బాలకృష్ణ, బానుమతి, హంస, శోభారాణి, చంద్రకళ, సుగుణ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహా సభకు తరలిన నాయకులు

మోత్కూరు : హైదరాబాద్‌లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఆదివారం నిర్వహించిన వామపక్షాల నాయకుల మహా సభకు మోత్కూరు నుంచి పలువురు నా యకులు తరలి వెళ్లారు. తరలివెళ్లిన వారిలో సీపీఐ యాదాద్రి జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి, గుండు వెంకటనర్సు, అన్నెపు వెంకట్, రాములు, మల్లేషం, రాములు, యాదిరెడ్డి, రాములమ్మ, లక్ష్మీనర్సయ్య, జిట్ట రాములు, దడిపల్లి ప్రభాకర్, కొంపెల్లి ముత్తమ్మ, పైళ్ల రాంరెడ్డి, మెతుకు అంజయ్య పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

తుర్కపల్లి: మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో ఎఫ్‌డీఎఫ్ నిధులు రూ. 25 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ఆదివారం ఎంపీపీ భూక్య సుశీలరవీందర్‌నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం బీఆర్‌ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కల్లూరి ప్రభాకర్‌రెడ్డి, సమన్వయ సమితి కన్వినర్ కొమ్మిరిశెట్టి నర్సింహులు, గ్రామశాఖ అధ్యక్షుడు కల్లూరి వెంకట్‌నర్సింహారెడ్డి, కల్లూరి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో బొడ్రాయి ప్రతిష్ఠాపన సందర్భంగా మహాత్మాగాంధీ విగ్రహం చుట్టూ చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ జన్నాయికోడె నగేష్ ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ యాస కవితాఇంద్రారెడ్డి, ఉప సర్పంచ్ నవ్య పాల్గొన్నారు.

బైక్ ర్యాలీని జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : ఈ నెల 11న మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని పురిష్కరించుకుని పట్టణంలో నిర్వహించనున్న బైక్ ర్యాలీని జయప్రదం చేయాలని జయంతి ఉత్సవ సమన్వయ కమిటీ కన్వీనర్ మాటూరి అశోక్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక పూలే విగ్రాహం వద్ద బైక్‌లకు స్టిక్కర్లు అతికించారు. కార్యక్రమంలో కొడారివెంకటేశం, రావులరాజు, మాయ కృష్ణ, బాలరాజు, ప్రమోద్‌కుమార్, శ్రీకాంత్, కుమార్ ఉన్నారు.

జై భీమ్ యాత్రను..

భువనగిరిటౌన్ : అంబేద్కర్ జయంతి పురష్కరించుకుని ఈ నెల14న పట్టణంలో నిర్వహించనున్న జై భీమ్ యాత్రను జయప్రదం చేయాలని ముస్లిం మైనార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం భువనగిరి పట్టణంలో పహాడినగర్‌లో జై భీమ్ యాత్రకు సంబంధిచిన పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్ ,మున్సిపల్ మాజీ చైర్మన్ లాయిఖ్‌అహ్మద్, మహ్మద్ రఫియోద్దీన్‌ఘూరీ ఉన్నారు.

ఘనంగా ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం



భువనగిరిటౌన్: జెండా ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు



చౌటుప్పల్ : ప్రభుత్వాస్పత్రిలో పండ్లు పంపిణీ చేస్తున్న ఎస్ఎఫ్ఐ వేడుకలు

భువనగిరిటౌన్ : పట్టణంలో ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మంగ ప్రవీణ్ హాజరై ఎస్ఎఫ్ఐ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో చందు, రేగు రమేష్, ఉపేందర్, పాండాల శరత్, ఎండీ మసూద్, సాయి, నిఖిల్, సాయి పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల, మున్సిపల్ అధ్యక్షులు బోయ దేవేందర్, సుర్వి నర్సింహ, నాయకులు రాచకొండ భార్గవ్, శివకుమార్, అంతటి వెంకటేష్, బోయ ఆనంద్, ఊదరి రవి, నవీన్, అరవింద్, నవీన్, సిద్దు, నిరంజన్, శ్రావణ్, శ్రీధర్, శివ, భాస్కర్, సాయితేజ, కిరణ్ పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని టేకులసోమారంలో ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో బొల్లెపల్లి వినయ్, మాద రాజు, చేగురి స్వామి, మోహన్, గోవర్ధన్, వెంకటేష్, శ్రీకాంత్, సైదులు, వెంకటేష్, రామలింగం, శశాంక్ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలోని స్థానిక ఇందిరా కాంగ్రెస్ భవన్‌లో ఆదివారం ఎస్ఎఫ్ఐ మండల, టౌన్ అధ్యక్షుడు సుంకరి విక్రం, జావేద్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, మక్బూద్, నవీన్, నాగరాజు, తేజ, నవ్య, మౌనిక, కీర్తన, మహేశ్వరి, రేఖ, సరిత, ఉమ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఈస్టర్ వేడుకలు



రామన్నపేట : చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు



మోత్కూరులో..

రామన్నపేట : రామన్నపేట సియోను సువార్త సంఘంలో ఆదివారం ఈస్టర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక ఆరాధనలు చేశారు. క్రీస్తు పాస్టర్లు క్రీస్తు బోధనలు వినిపించారు. వేడుకల్లో అధ్యక్షుడు బి.ప్రభువరకుమార్, ఉపాధ్యక్షుడు జేఎస్ విక్టర్ ఇమ్మానుయేలు, డి.జేమ్స్ ప్రధానకార్యదర్శి జేఎస్. జెస్సీమార్టిన్, హిజ్కియా, కేజే అబ్రహం కుమార్, స్వర్ణలత పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని అన్నెపువాడలో గల ఫుల్‌గాస్పల్ చర్చిలో ఆదివారం ఈస్టర్ పండుగను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాస్టర్ వైఎస్.ఆశిర్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సంఘ సభ్యులు దావిద్, మోశె, దేవదానం, క్రీస్తు, దాసు, యాకోబు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ



తుర్కపల్లి : పోస్టర్ ఆవిష్కరిస్తున్న గ్రామీణ వైద్యులు

సంస్థాన్ నారాయణపురం : సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహిం చనున్న మహాసభలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల లింగస్వామి, సికిలంమెట్ల వెంకటేష్, ఓగోటి లక్ష్మణ్, ఎస్ఎన్.చారి, పరుశురాములు పాల్గొన్నారు.

తుర్కపల్లి: సుశ్రుత గ్రామీణ వైద్యుల జిల్లా వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్నకిష్టయ్య అన్నారు. ఆదివారం వార్సికోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 11న భువనగిరిలోని రావిభద్రరెడ్డి ఫంక్షన్ హాల్లో జిల్లా ఆరోవ వార్సికోత్సవాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల మండల అధ్యక్షుడు పెండెం రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి కందిగట్ల లక్ష్మయ్య, మండల ఉపాధ్యక్షుడు బాలయ్య, గ్రామీణవైద్యులు కళ్యాణం క్రిష్ణ, శ్రీనివాస్, శంకర్ పాల్గొన్నారు.

పలువురికి ఆర్థికసాయం అందజేత



రామన్నపేట : ఆర్థికసాయం అందజేస్తున్న బాల్యమిత్రులు

వలిగొండ : మండలంలోని పులిగిళ్లకు చెందిన బండారు నర్సమ్మ ఇటీవల మృతిచెందింది. డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమకూర్చిన రూ. 10 వేల ఆర్థికసాయాన్ని ఆదివారం కాంగ్రెస్ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో స్వామి, వెంకటేశం, సంజీవ రెడ్డి,వడ్డేమాను దేవేందర్, నరేందర్ రెడ్డి, భాస్కర్, చంద్రారెడ్డి, మల్లయ్య, మంద రాజు, కృష్ణ, నరేష్, రమేష్ పాల్గొన్నారు. రెడ్లరేపాకకు చెందిన కోమల్ల సరోజన అనారోగ్యానికి గురై ఆస్పత్రిపాలు కావడంతో బీఆర్‌ఎస్ జిల్లా నాయకు డు గుర్రం లక్ష్మారెడ్డి రూ. 5వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో మల్లేష్, జహంగీర్, హైమత్, నర్సింహ ఉన్నారు.

రామన్నపేట : రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల(బాలుర ఉన్నత పాఠశాల)1989–90 ఎస్ఎస్‌సీ బ్యాచ్‌కు చెందిన చినపాక వెంకటేశ్వర్లు కొన్నేళ్లుగా పక్షవాతంతో బాధపడుతున్నాడు. వైద్య ఖర్చులు, కుటుంబ అవసరాల కోసం అతడి బాల్య మిత్రులు ఆదివారం రూ.50వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో లాయఖ్‌అలీ, పొట్లపల్లి శ్రీధర్, పాల్వంచ హరికిషన్, గోదాసు రమేష్, బొడ్డు భిక్షం తదితరులు పాల్గొన్నారు. మండలంలోని వెల్లంకి సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి ఆదివారం కొంగరి జయలక్ష్మి కుటుంబానికి రూ. 50వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయనవెంట ఈసం ప్రభాకర్‌రెడ్డి, తలారి లింగస్వామి,కాట్రేగు సంజీవ, గోదుమల శీనప్ప, రామ్మూర్తి ఉన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని నాగినేనిపల్లి గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ మంత్రాల వెంకటేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. గ్రామానికి చెందిన లారీ అసోసియేషన్ సభ్యులు ఆదివారం మృతుడి కుటుంబానికి రూ.35 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బీరప్ప, గణేష్, స్వామి, శ్రీశైలం పాల్గొన్నారు.

మోటకొండూర్: మండలంలోని అమ్మనబోలు గ్రామానికి చెందిన భిక్షపతి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని బీజేపీ రాష్ట్ర నాయకుడు సూదగాని హరిశంకర్‌గౌడ్ ఆదివారం పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లేష్, శ్రీధర్‌రెడ్డి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

వడ్డెర కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

భువనగిరిటౌన్ : వడ్డెర కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలని తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పల్లపు సమ్మయ్య డిమాండ్ చేశారు. ఆదివారం భువనగిరిలో ఆ సంఘం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్లు నేటికి సంచార జీవితం గడుపుతూ విద్యకు ఉపాధికి సామాజిక విడబాటుకు దూరంగా జీవనం సాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివరాత్ర లక్ష్మమ్మ, దుర్గయ్య, హరికృష్ణ, పాపయ్య, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

కంఠమహేశ్వర స్వామికి పూజలు

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట మున్సిపాలిటీలోని యాదగిరిపల్లిలో కాటమయ్య (కంఠమహేశ్వరస్వామి)కు డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గౌడ కులస్తులు ఆయనను శాలువాతో సన్మానించారు. పూజల్లో గౌడ సంఘం అధ్యక్షుడు సీస కృష్ణ, కుల పెద్దలు మిట్ట వెంకటయ్య, పాండవుల భాస్కర్ తదితరులున్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

వలిగొండ : మండలంలోని సంగం గ్రామానికి చెందిన బీమనగోని జంగయ్యకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ. రూ.22వేల చెక్కును ఆదివారం స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కీసరి రాంరెడ్డి, నాగరాజు, ఉండాడి వెంకటేష్,వరికుప్పల మల్లేశం, శ్రీరాం వెంకటేష్, ఉండడి రామచంద్రం, మేకల మల్లేశం,జక్కుల భిక్షపతి, బాలకిషన్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని శివారెడ్డిగూడెం గ్రామానికి చెందిన అంతటి ధనుంజయ్యకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ. 60వేలు, సరసాని యాదిరెడ్డికి రూ. 36వేలు, వంగేటి రాములమ్మకు రూ.12వేల చొప్పున మంజూరైన చెక్కులను ఆదివారం బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు సరసాని నర్సిరెడ్డి, ఉపసర్పంచ్ నారి రాజేందర్ అందజేశారు. కార్యక్రమంలో మోహన్‌రెడ్డి, వారాల రాంచంద్రారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మల్లారెడ్డి, వసంత, గుండు లక్ష్మి, పెంటమ్మ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరులో 'బలగం' ప్రదర్శన

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, స్థానిక ప్రజా భారతి సామాజిక సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి బలగం సినిమాను ఎల్ఈడీ స్క్రీన్‌లపై ప్రదర్శించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ లక్ష్మీనర్సింహారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, రెడ్‌క్రాస్ డైరెక్టర్లు పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, కె.ప్రభాకర్ రెడ్డి, ఎస్.ఎన్.చారి, ప్రజా భారతి సంస్థ అధ్యక్షులు అరవిందరాయుడు, కార్యదర్శి గుమ్మడెల్లి వెంకన్న, కోశాధికారి గాదె వెంకటేశ్వర్లు, తొర్ర ఉప్పలయ్య, బయ్యని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మండలంలోని మంతపురి గ్రామంలో ఆదివారం కచ్చీరు దగ్గర యువకులు ఆధ్వర్యంలో బలగం సినిమా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యుడు కొరుటూరి శ్రీకాంత్, సతీష్, రాజు, కర్ణాకర్, వెంకటేష్, నవీన్, మహేందర్, అనీల్, రాజు, సర్పంచ్ లావణ్యనర్సింహులు పాల్గొన్నారు.